3. విరువు గట్టివియో – జనుల రక్షించు – బిరుదలయ్యవియో = పరమ రక్షకుండా నా – పాపబంధము లవియో – పరిశోధించెడి వారి – పట్టుకొమ్మలవియో ॥ఎందు॥
4. ఆకాశమందు – దూతలు కొల్వ – నతితేజ మొందు = ప్రాకటమైన నీ సదముల్ పగులురాల – తాఁకునఁబగిలి ర – క్త ధారలొల్కఁగను ॥నెందు॥
5. పరమందుఁగల్గు – పరిమళముచేఁ – బసమించి వెల్గు = చిరమౌ దేహమునకు నా – యెరుష లేమను నట్టి – పురములోపలి మన్ను – పూత మయ్యెనా ప్రభువా ॥ఎందు॥
6. ఒక పాలివెతలా – రవ్వంతైన – సుకరమౌ స్థితులా = యకటా చెదరి గుండె – లదరి ఝుల్ ఝుల్‌మని – యొకటిఁ బొందక తాప – మొంది కుందునే కర్త ॥ఎందు॥

– రావూరి రంగయ్య

## 204 సిలువను జూడుఁడి

రా – బిళహరి (చాయ : మేలుకొనరే) తా – త్రిపుట

సిలువగనుఁడీ

సిలువలో వ్రేలాడు ప్రభువే – విలువ కందఁగ రాని యీవుల = నెలమి మనకై – కొనియెఁగల్వరి – నిపుడు సాష్టాంగము లొనర్చుచు ॥సిలువ॥

1. కొరత చావయినను మరణము – వఱకుఁదనుఁ దగ్గించుకొని మన = కొఱకు దాసుండగుచు రిక్తుని – కరణి నిట జీవము నొసంగెడు ॥సిలువ॥
2. తనను నమ్మినవారు చావక – యనిశ జీవమునొంది బతుకను = దన స్వపుత్రుని నిచ్చునంతఁగఁ – దండ్రి ప్రేమించెను జగంబును ॥సిలువ॥
3. పాప మెఱుగని వాని మనకై – పాపముఁగ నొనరించి దేవుఁడు = శాపగ్రస్తులలోన నొకఁడుగ – మా ప్రభుండెంచంగఁ బడియెను ॥సిలువ॥
4. లోకమాంస పిశాచులని యెడి – భీకారుల పొంగుఁ గృంగను = శ్రీ కరుఁడు మన దేవతనయుం – డౌ కృపానిధి దీనుడయ్యెను ॥సిలువ॥
5. ఘోరయుద్ధముఁ జేసివైరిని – గూలఁద్రోసిన తావిదే మన = పారమార్థిక బలము కిరువగు – ధీర శ్రేష్ఠుఁడు దిశలు ఘళ్లన ॥సిలువ॥

దేశ మిత్తు నని – శ్రీకరుం డెహోవా సెలవిచ్చెను ॥దశమ॥



6. శరణు గలదిఁక పాపకోటికి – స్వామి ద్రోహపు శత్రులకు సహ = కరుణ రుధిర కణాగతంబున – కలుష రహిత మనంత రక్షణ ॥సిలువ॥
7. మాకు ప్రేమ సారమయ్యెను – మాకు జీవనాధారమయ్యెను = మాకుఁ దృష్టి సునీరమయ్యెను – మాకుఁ బరమ విచారమయ్యెను ॥సిలువ॥
8. నమ్ముదము సైన్యముల ప్రభువును – చిమ్ముదము సందియము లాత్మను = క్రమ్ముదము మోక్షపురి బాట సు – ఖమ్ము మన హృదయమ్ము లొందను ॥సిలువ॥

– రావూరి రంగయ్య

## 205 సిలువ ధ్యానము

రా – ముఖారి తా – ఆది

ఏమి నేరంబులేక – యా మరణస్తంభము – నేల మోయ నాయెను – నా యేసు – ఎంత ఘోరము లాయెను = ఈ మానవులు యెరుషలేము బైటకు దీయ – నేమి నేరము దోచెను ॥ఏమి॥

1. మున్ను దీర్ఘదర్శు – లెన్నిన రీతిని – కన్నెకడుపున బుట్టిన – నా యేసు – వన్నె మీరంగ బెరిగిన = చెన్నైన నీ మేను – చెమట బుట్టంగ నీ – కిన్ని కడగండ్లాయెను ॥ఏమి॥
2. కన్నతల్లి యిట్టి – కడగండ్లు గాంచిన – కడుపేరీతినోర్చును – నా యేసు – గాంచనేలను గూలును = నిన్నెరిగి నట్టివారు – నీ పాట్లు గని యేడ్చు – చున్నారలీ వేళను ॥ఏమి॥
3. అయ్యయ్యో యూదు – లింత నెయ్యంబు దప్పిరైన – భయంబు విడిచి పూని – నా యేసు – మోయ శక్యంబు గాని = కొయ్యమూపు నెత్తి – రయ్య నీ కెంత భార – మయ్య వెతజూడ జాలను ॥ఏమి॥
4. పిల్ల లాట్లాడినట్లు – ముల్లులతో కిరీట మల్లి నెత్తిన గొట్టిరి – నా యేసు – పల్లరుపు లధికమాడిరి = ఎల్లవారిలో నిన్ను – ఎగతాళి గావించి – మొగము మీా దెల్లనుమిసిరి ॥ఏమి॥
5. కొరడాలతో నిన్ను – గొట్టి కండ్లకు గంత – గట్టి చేజరిచి వేద్కను – నా యేసు – అట్టి వారెవ్వరంచును = విరగ భావంబునడిగి – నెక్కిరించుచు నీ – వెంబడి వత్తురేలను ॥ఏమి॥